జర్నలిస్టులపై కేసులు అప్రజాస్వామికం

విశాలాంధ్ర - కొత్తూరు : సాక్షి దినపత్రిక పైన పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి పైన కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు దాడులు చేయటంపై నిరసిస్తూ కొత్తూరు నాలుగు రోడ్ల కోడలు కొత్తూరు మండలం జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్రమ కేసులు దాడులు అరికట్టాలని కోరుతూ తాసిల్దార్ కే.బాలకృష్ణ వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పలు పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ వార్తను మన సోదరులు మీ పత్రికల్లో ప్రచురించగలరని కోరుచున్నాను.

పనులు వేగవంతం చేయండి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అత్యవసరంగా చేయాల్సిన పనులను తక్షణమే వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న పనుల ప్రగతిపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ఉన్న తొమ్మిది గురుకులాలకు అత్యవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, నిర్మాణాలపై ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమీక్షలో దుప్పలవలస (మైదానం పాత నిర్మాణాలు, రోడ్లు), శ్రీకాకుళం పెదపాడు (దోమతెరలు, డ్రైనేజీ, లీకేజీలు), అమదాలవలస (కొల్లివలస డార్మెటరీ, ప్రహరీ గోడ, శానిటేషన్, విద్యుత్తు), తామరపల్లి (ఆధునీకరణ, నీటి సరఫరా) హాస్టళ్లలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులపై కలెక్టర్ చర్చించారు. ముఖ్యంగా కొల్లివలసలో మోడ్రన్ కిచెన్ కోసం రూ.15 లక్షలు, పలాస మమ్మతులకి రూ.10 లక్షలు అవసరమని అధికారులు తెలిపారు. నందిగాం హాస్టల్‌లో రూ.1.79 కోట్లతో జరుగుతున్న డైనింగ్ కం కిచెన్ హాల్, తరగతి గదుల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని గడువు విధించారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని హాస్టల్స్‌లో పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం సరిగా లేదని ఫిర్యాదులు రావడంతో, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం, నాణ్యతలో రాజీ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో ఈఈ బి. రామకృష్ణ, డీఈఈ బి. శ్రీరాములు, జిల్లా కో ఆర్డినేటర్ వై. యశోద లక్ష్మీ, వివిధ హాస్టళ్ల ప్రిన్సిపాల్స్‌కు పనుల పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.

మూలపేట పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంత బొమ్మాలి మండలం మూలపేట పంచాయతీలో శుక్రవారం స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వ హించారు. స్థానిక పంచా యతీ కార్యదర్శి అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. వీధుల్లో ఉన్న వ్యర్థాలను తొలగించి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్ జీరు బాబురావు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఉన్నారు.

ఫిర్యాదులు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - పలాస : ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు సత్వర చర్యలు చేపట్టి పిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కాశీబుగ్గ, టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల కోసం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు. స్వీకరించిన వినతి పత్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదులల్లో పౌర సంబంధాలు, కుటుంబ, ఆస్తి తగాదాలు, మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు పిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం



విశాలాంధ్ర - టెక్కలి : మండలంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై శుక్రవారం బిజెపి నాయకులు ఉక్కు పాదం మోపారు. ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ మరియు ప్రభుత్వ స్థలం ఆక్రమణ జరిగిందని గురువారం వచ్చిన పత్రికలు మరియు స్థానిక ప్రజలు తెలిపిన మేరకు అక్రమ నిర్మాణాలు పరిశీలించారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులతో బీజేపీ నాయకులు మాట్లాడి అక్రమంగా కట్టిన వాటిని తొలగించి సమస్య పరిష్కరించారు. దీంతో స్థానిక ప్రజలు డ్రైనేజ్ సమస్య పరిష్కారంకి స్పందించిన అధికారులకు, బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలు తొలగింపులో మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, భారతీయ జనతా యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజ్ కుమార్, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు, బీజేపీ సర్పంచ్ చింతాడ శ్రీను, టెక్కలి మండలం ప్రధాన కార్యదర్శి శాసన పూరి శ్రీను, మండల ఉపాధ్యక్షులు బాబురావు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దీపావళి టపాసులు విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : దీపావళి టపాసులు విక్రయాలు జరిపేందుకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌లతో కలసి సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల వద్ద ఎవరూ నిద్రించరాదని, బ్యారల్స్‌లో నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అగ్నిమాపక సాధనాలని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వకుండా షాపుల వద్ద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక అనుమతులు ఇచ్చే ముందు క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులు జారీ చేయాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్ లో శ్రీకాకుళం, టెక్కలి, పలాస ఆర్డీఓలు కె.సాయి ప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులు ఆదర్శప్రాయులు

డీఎల్ఎస్ఏ కార్యదర్శి హరిబాబు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వయోవృద్ధులు సమాజానికి ఎప్పుడూ భారం కాదని, వారు భావితరాలకు మార్గదర్శకులు, ఆదర్శప్రాయులు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. వృద్ధులను ఆశ్రమాలలో చేర్చడం బాధాకరమని పేర్కొన్న ఆయన, వారికి న్యాయ సహాయం అందించడంలో డీఎల్ఎస్ఏ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని భరోసా ఇచ్చారు. స్థానిక కలెక్టరేట్ సమీపంలోని శాంత అనురాగ నిలయం వృద్ధాశ్రమాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సీనియర్ సిటిజన్ల చట్టంతో పాటు నాల్సా పథకాల ద్వారా వారికి అందాల్సిన ప్రయోజనాలను, న్యాయ సహాయాన్ని అందించడంలో సంస్థ ముందుంటుందని హామీ ఇచ్చారు. వయోవృద్ధులకు ఏ చిన్న సమస్య వచ్చినా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఆయన తలసేమియా వ్యాధిగ్రస్తులను సైతం పరామర్శించారు.

కిడ్నీ వ్యాధితో గిరిజన మహిళ మృతి

విశాలాంధ్ర - పలాస : మండలం లొద్దభద్ర పంచాయితీ, పొత్రియ గ్రామానికి చెందిన గిరిజన వివాహిత మహిళ సవర జమున మృతి చెందింది. జమున గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ పలాసలో గల సామజిక ఆసుపత్రిలోను,కిడ్నీ ఆసుపత్రి లోను చికిత్స పొందుతూ వచ్చింది. మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందడానికి స్తోమత లేక చివరికి ఆమె స్వగ్రామమైన పొత్రియలో గురువారం రాత్రి 9 గంటలకు మరణించింది. ఆమె భర్త అంగవైకల్యం, కావడంతో కుటుంబభారమంతా ఆమె మోసేది. ఆమె పాప పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ప్రస్తుతం ఆ పాప చదువు అగమ్య గోచరంగా మారిపోయింది. అనాధగా మిగిలిపోయింది. ఆ కుటుంబం రోడ్డున పడింది. కిడ్నీ వ్యాధితో మరణించిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదుకోవాలని ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు కోరారు.

సేవలే గుర్తింపునిస్తాయి

ఎంఈఓలు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ

విశాలాంధ్ర - కవిటి : ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు ఎల్లవేళలా మనల్ని గుర్తించేలా చేస్తాయని మండల విద్యాశాఖ అధికారులు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణలు అన్నారు. కవిటి మండలం ముత్యాలపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు బల్లెడ భారతీదేవి, శ్రీరామ్మూర్తి బిసాయిలను ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు తల్లిదండ్రుల కమిటీ, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.వారు పాఠశాలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు చిత్రి ఈశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జల్లు విజయలక్ష్మి కపాసుకుద్ది పంచాయతీ ఉప సర్పంచ్ పాతిన చంద్రశేఖరం, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు వద్ది రాజేష్, రెయ్యి లోకనాథము, గ్రామ పెద్దలు పాతిన వెంకటరావు, కోనారి కృష్ణారావు, పద్మనాభం, ఉపాధ్యాయులు శివ, హారిక తదితరులు పాల్గొన్నారు.

సుమిత్‌కు ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : ఇటీవల ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్ 2025 లో దేశవ్యాప్తంగా పోటీగా వచ్చిన ఆలోచనల మధ్య క్లిష్ట సమస్యల పరిష్కారంలో తన ప్రతిభను చాటి చెప్పి ప్రకాశించి ప్రథమంగా నిలిచి మహారాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న రత్నాల సుమిత్ కుమార్ ను కవిటి శ్రీ చింతామణి సొండి కుల సంక్షేమ సంఘం వారు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు శుక్రవారం కవిటి మండలం శ్రీ చింతామణి సొండి కుల సంఘం వారు నేరుగా ఆర్. బెలగాంలో ఉన్న సుమిత్ కుమార్ ఇంటికి వెళ్లి సుమిత్ను వారి తల్లిదండ్రులను కుటుంబ సభ్యులను అభినందనలు తెలియజేశారు. స్థానిక పెద్దలు, కుటుంబ సభ్యులు సమక్షంలో కుల సంఘం వారిచే దుస్సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చింతామణి సొండికుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, సుమిత్ కుటుంబ సభ్యులు, జాడుపూడి, బెలగాం గ్రామాల కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర - మందస : రాష్ట్రంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం ఆపాలని వైసిపి మండల అధ్యక్షులు దల్లి జానకిరామ్ అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకై రచ్చబండ కార్యక్రమం శుక్రవారం మండలం బహడపల్లి గ్రామంలో మండల పార్టీ అద్వర్యం రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దల్లి జానకిరెడ్డి, యమ్పీపి డొక్కరి దానయ్య, సీనియర్ నాయకులు సొర్ర డిల్లీరావు, రాపాక శేషగిరి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పులారి పితాంబరం, పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిన వెంకట్, సర్పంచ్ ప్రతినిధి బొడ్డు ఉమాపతి,పార్టీ నాయకులు దున్న హరికృష్ణ, బెలమర జీవన్, బత్తిన లక్ష్మణ్, మీడియా రామకృష్ణ,డాక్టర్ జయరాం, మామిడి తులసయ్య, మామిడి కృష్ణారావు, సార రవి, సాలిన లక్ష్మీనారాయణ, సాలీన కార్తీక్,పెద్దసంఖ్య లో మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గ్రామ కమిటీల ఎంపిక జరిగింది. గ్రామ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మామిడి తులసయ్య, యువజన విభాగం అధ్యక్షులుగా మద్దిల జగదీష్, మహిళా విభాగం అధ్యక్షరాలుగా పందిరి ఈశ్వరి, బిసి విభాగం అధ్యక్షులుగా కొర్నాన లోకనాథం, ఎంపికయ్యారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పెద్ద కపాసుకుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, హెచ్ఎం జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రంగారావు, సురేష్, శ్రీదేవి, నివేదిత, మేరీ గ్రేస్ ఉపాధ్యాయులకు సాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షరంపై దాడి అమానుషం

- తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలి - పత్రిక స్వేచ్ఛపై దాడులు, రాజ్యాంగ హక్కులు కాపాడాలి
- సాక్షి ప్రతినిధులపై దాడిని ఖండించాలి - సాక్షి ఎడిటర్ పై అక్రమ కేసులకు నిరసన
- ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెండి నర్సింగరావు

విశాలాంధ్ర - టెక్కలి : అక్షరంపై దాడి అమానుషం అని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెండి నర్సింగరావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సాక్షి జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మద్యంపై రాసిన వార్తలకు అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. పత్రిక స్వేచ్ఛ, దాడులు రాజ్యాంగ హక్కులు కాపాడాల్సిన ప్రభుత్వాలే ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఇక జర్నలిస్టుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సాక్షి హైదరాబాద్ కార్యాలయంపై దాడులు, ఎడిటర్ ధనుంజయ రెడ్డి, నెల్లూరు బ్యూరోకు నోటీసులు ఇవ్వడంపై ఖండించారు. జర్నలిస్టులపై పెడుతున్న తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని, జర్నలిస్టులు ను స్వేచ్ఛగా వార్తలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ రమణ, అభి, రవి, రాజేష్, రామారావు, ప్రవీణ్, రాజశేఖర్, రంగబాబు, భాస్కర్, ప్రవీణ్, రమేష్ మరియు స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి వైద్య విద్యను దూరం చేయకండి

వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : కూటమి ప్రభుత్వం పేదవారికి హక్కుగా భావించే వైద్యం విద్యను ప్రైవేటు పరం చేసి కార్పొరేట్లకు మెడికల్ కాలేజీలను అప్పనంగా అందించేందుకు కుట్ర చేస్తున్నారని వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలో శుక్రవారం రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. వైసిపి అధినాయ కులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు తిమ్మాపురం, వెంగళరావు కాలనీలో కోటి సంతకాల సేకరణ జరు గుతుంది. పేదవానికి వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి సర్కార్ చూస్తుందని దీన్ని పేద ప్రజలు ప్రతికటించాలన్నారు. పేద వానికి వైద్య విద్య దూరం కాకూడదన్న ఉద్దేశంతో ఆనాటి ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టారని, వైసీపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏకంగా 17 మెడికల్ కళాశాలలను నెలకొల్పి అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ప్రభుత్వ పరంగా కొనసాగిస్తే వాటిని కార్పొరేట్లకు ధారాధత్వం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే వైద్యం తీవ్ర సంక్షోభంలో పడుతుందని ఆవేదన చెందారు. రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టిన నాటి నుంచి అన్ని వర్గాల వారిని అదః పాతాళానికి తొక్కేసి కార్పొరేట్లకు అందల మెక్కిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వపరంగా మెడికల్ కాలేజీలు నడిపేంతవరకు కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కి అందించి ప్రభుత్వానికి మెడలు వంచి ప్రైవేట్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడుతామన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ సేక కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు సంపత రావు రామారావు, పొదిలాపు తిరుపతిరావు , పొదుగు శ్రీనివా సరావు,దుంపల శ్యామ్ ,పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, మామిడి రమేష్, బండి హేమ్ సుందర్ మరియు కార్యకర్తలు అభిమానులు సంతకాలు చేశారు.

తప్పుడు కేసులు పెడితే సహించేది లేదు..

వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - పలాస : వైసిపి నాయకులపై, కార్యకర్తలపై పోలీసు తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని వైసీపీ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ మంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. పలాసలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో శుక్రవారం ఆయన డా.అప్పలరాజు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ ప్రజా సేవలో చురుకుగా ఉన్న డా.సీదిరి అప్పలరాజుపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేయడం పట్ల తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఈ విధమైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అప్పలరాజుకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ఎక్కువగా ఉన్నాయని, చిత్త శుద్ధితో పనిచేస్తున్న వైసిపి నాయకులను కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. రాష్ట్ర వైసీపీ పిలుపు మేరకు జిల్లాలో అనేక నిరసన కార్యక్రమాలు పార్టీ శ్రేణులు చేపడుతున్నాయని రైతుల సమస్యలు, విద్యార్థుల సమస్యలు, అక్రమ మద్యంపై పోరాటాలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వ సూచన మేరకు పోలీస్ అధికారులు అనేక నిర్బంధాలు పెడుతున్నారని అన్నారు. న్యాయానికి అండగా ఉండవలసిన పోలీస్ వ్యవస్థ అనేక రకాలుగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పలాసలో అక్రమ మద్యానికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన ర్యాలీని అడ్డుకొని కేసులు పెట్టడం విచారకరమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇట్లాంటి కార్యక్రమాలు చేయడం మంచిది కాదన్నారు. మాజీ మంత్రి అప్పలరాజు పై, వైసీపీ కార్యకర్త వేణుగోపాల్ రెడ్డి పై కేసులు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని తక్షణమే తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఇటువంటి చర్యలు ఆపాలని ఎస్పిని కోరారు. శాంతి జిల్లా శ్రీకాకుళమని పోలీసులు దురుసుగా కార్యక్రమాలు చేయకుండా చట్టపరంగా చేస్తే తాము అంగీకరిస్తామని రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గి తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని అన్నారు. కూటమి ప్రభుత్వ అణచివేత ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో దీనికి తగిన గుణపాఠం చెబుతారని ధర్మాన కృష్ణ దాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మాజీ మంత్రి సీదిరి ని కలిసిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు,మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, ఇచ్చాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి

సర్వ శిక్షా అభియాన్ ఏపీసీ శశిభూషణ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : బాల్య వివాహాలు నిర్మూలించాలని సర్వ శిక్షా అభియాన్ ఎపిసి శశిభూషణ్ తెలిపారు. అంతరాజతీయ బాలికా దినోత్సవాలు సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల రక్షణ విభాగం ఆద్వర్యంలో శుక్రవారం పట్టణ పరిధిలోని ప్రభుత్వ మహిళా కళాశాల నుండి సూర్య మహల్ జంక్షన్ వరకు బాలికల రక్షణ, హక్కులు, బాల్యవాహల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం సూర్యమహల్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ర్యాలి ప్రారంభానికి ముందు బాలికల రక్షణకు మద్దతుగా పాల్గొన్న అందరితో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం బాలికల రక్షణకు సంబంధించి రెండు రకాల గోడ పత్రికలు అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి ఐ. విమల మాట్లాడుతూ ఈ కార్యక్రమం 11 అక్టోబర్, 2025 అంతర్జాతీయ బాలికా దినోత్సవం పురష్కరించుకొని ఆ రోజు నుండి 18వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓల ద్వారా అన్ని విద్యా సంస్థలలో బాలికల రక్షణకు సంబంధించి వ్యాచరచన, డ్రాయింగ్, సాంస్కృతిక, మొదలగు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను మండల స్థాయి కార్యక్రమాలలో అందజేయడమైనదన్నారు. క్షేత్ర స్థాయిలో బాలికల రక్షణ పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ యు. శ్రీలక్ష్మి, జిల్లా బాలల రక్షణ అధికారి కె.వి.రమణ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ డి. ఉమామహేశ్వరి, నోడల్ అధికారి కె.మణమ్మ, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు, సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలలు, సిబ్బంది ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సిబ్బంది, బాలికలు హాజరయ్యారు. బాలికల యొక్క హక్కులు, బాల్య వివాహల నిర్మూలన బాలికల రక్షణకు అన్ని శాఖల నుంచి సహకరించాలని ఐసిడిఎస్ పిడి ఐ.విమల కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల రక్షణ అధికారి కె.వి రమణ, సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, పట్టణ పరిధిలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

పిల్లల పోషకాహార ఆవశ్యకతపై కేజీబీవీలో అవగాహన

ఎడిషనల్ ప్రాజెక్ట్ అధికారి అనురాధ

విశాలాంధ్ర - పోలాకి : కిషోర్ బాలికలు సరైన సమయంలో పోషణ తీసుకోవడం వలన అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఎడిషనల్ ప్రాజెక్ట్ అధికారి అనురాధ అన్నారు. శుక్రవారం గంగివలస కేజీబీవీ కళాశాలలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు వేడుకలు సందర్భంగా కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ శారద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తు ప్రణాళికలో మంచి సామర్థ్యం కలిగి మంచి ఆలోచనలతో ఉన్నత శిఖరాలకు ప్రతి ఒక్కరు ఎదగాలని సూచించారు. రోజు పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనతను అధిగమించవచ్చునని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా పిల్లలు వ్యాసరచన పోటీలు తదితరఆట పాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ శ్రీదేవి దుర్గమ్మ సోమేశ్వరి మహిళా పోలీస్ ఇందుమతి కార్యకర్తలు పూజ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

Government of Andhra Pradesh
Endowments Department
E-PROCUREMENT TENDER NOTICE

Reconstruction of Mandapam to Sri Chakraperumalla Swamy Temple at Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam district. NIT No.P/COE/986/2025, Dt.18.08.2025. For further details log onto website **https://tender.apeprocurement.gov.in** For further details contact Ph. 8897518275.

TRUSTEE
Sri Chakraperumalla Swamy Temple,
Bejjiputtuga (V), Kaviti (M), Srikakulam district.

కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ శ్రేణులకు పిలుపు

విశాలాంధ్ర - కవిటి : బీదవాని ఆరోగ్యం కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోరాటం చేస్తుంటే, తన తాబేదారుల కోసం చంద్రబాబు నాయుడు ఆరాటపడుతున్నారంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఈ మేరకు ఆయన కవిటి మండలంలోని లండారి పుట్టుగ పంచాయతీ పరిధి కొత్త పుట్టుగ లో స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు ఇంటి వద్ద రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రస్తుత ప్రభుత్వం యధా విధిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే పౌరులకు వైద్యం ఉచితంగా అందే అవకాశాలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యమ బాట పట్టామని, ఈ పోరాటానికి ప్రజలంతా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని నిరూపించేందుకు ప్రతి పౌరుడు సంతకం చేసి వైకాపా పోరాటానికి తోడుగా నిలవాలని కోరారు.

కూటమిపై తీవ్రస్థాయిలో ప్రజా వ్యతిరేకత... ఎమ్మెల్సీ నర్తు రామారావు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రస్థాయిలో తిరుగుబాటు వ్యతిరేకత ప్రారంభమైందని శ్రీకాకుళం నియోజకవర్గ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు నర్తు రామారావు అన్నారు. రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటి వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. శవషానపుట్టుగ గ్రామానికి చెందిన కరుడుగట్టిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దుర్గాసి కృష్ణరావు, మట్ట బూసయ్య, నర్తు కోయారయ్యా వైసీపీలో చేరడాన్ని స్వాగతించారు. వారికి అనునిత్యం అండగా ఉంటామని భరోసా కల్పించారు. హామీలను నెరవేర్చకుండానే సూపర్ సిక్స్ పూర్తి చేసామని అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు ప్రభుత్వానికి తగిన సమయంలో బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అంద జేశారని, ఈ ప్రభుత్వం ఇస్తామన్న సంక్షేమం కూడా ఇవ్వడం లేదని, నిధులన్నీ ఎటువైపు మళ్ళీ పోతున్నాయో అనే అనుమానం ప్రజలకు కలుగు తోందని అన్నారు. తన పంచాయతీలో రచ్చబండ కార్యక్రమానికి ప్రియతమ నేత కృష్ణదాస్ హాజరు కావడం శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. గత ప్రభుత్వాలలో అర్హులుగా ఉన్న లబ్ధిదారులు, ఈ ప్రభుత్వంలో అనర్హులుగా ఎలా మారిపోతున్నారో అనుభ వజ్ఞుడైన ముఖ్యమంత్రి చెప్పాలని ఎద్దేవా చేశారు. ఈ 17 ప్రభుత్వ కళాశాలలు ద్వారా రోగులకు వైద్యం అందడంతో పాటు, సామాన్య కుటుంబాలకి చెందిన విద్యార్థులు వైద్య వృత్తిలోకి వెళితే జగన్మోహన్ రెడ్డికి అద్భుతమైన పేరు ప్రఖ్యాతలు వస్తాయని వక్ర బుద్ధితో వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

కమిటీలను పూర్తి చేద్దాం... నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ.

జగనన్న సూచనల మేరకు నియోజకవర్గంలో అన్ని కమిటీలను పూర్తి చేసి వారిని సమన్వయం చేద్దామని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా పరిషత్ చైర్పర్సన్ విజయ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారానే సామాన్య ప్రజలకు వైద్యంతో పాటు వైద్య విద్య కూడా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్, నర్తు నరేంద్ర యాదవ్, పిలక రాజ్యలక్ష్మి, శాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, భారతీ దివ్య, ఇప్పిలి కృష్ణారావు, పట్నాయక్, వైసీపీ నాయకులు, ఎంపీపీలు, జడ్పిటిసి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియాపై రాజకీయ కక్షలు సరికాదు : లిబరేషన్ రాష్ట్ర నాయకులు తామాడ



విశాలాంధ్ర - పలాస : సాక్షి దినపత్రిక ప్రధాన కార్యాలయాలపై కూటమి ప్రభుత్వ శక్తులు దాడి చేయడం దారుణమని సమాజానికి అద్దం పట్టే పత్రిక ప్రపంచంపై పాలక వర్గాలు దాడి చేయడం ప్రజాస్వామిక విలువలను కాలరాయడమే అవుతుందని ప్రజాస్వామిక వాదులందరూ ఈ చర్యను తీవ్రంగా గర్హించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్రికా ప్రపంచం కూడా వారి మధ్యన ఎన్ని సమస్యలు ఉన్న పత్రికా విలువలను కాపాడటానికి నిలబడాలని విజ్ఞప్తి చేసారు. పత్రికా ప్రపంచం చీలిపోయి పాలక పక్షాలు భాగాలుగా మారకూడదని ప్రజాస్వామిక విలువల కోసం, ప్రజాస్వామిక విలువలనే కాలరాతకు వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలని సిపిఐ యం యల్ లిబరేషన్ విజ్ఞప్తి చేస్తుందన్నారు. సమాజానికి మూల స్తంభమైన మీడియాపై రాజకీయ కక్షలు సరికాదని, ప్రభుత్వ వైఫల్యాలు ప్రశ్నించినందుకు ఏపీ ప్రభుత్వ దాడులు హేయమైన చర్య అని సిపిఐ యం యల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు అన్నారు. ఏపీలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులను నిరసిస్తూ జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం నిరసన చంద్రబాబు ప్రభుత్వం తీరును ఎండగట్టారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సాక్షి పత్రికపై చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైనది కాదన్నారు. నిజాలు నిర్భయంగా రాసే, చూపించే మీడియా సంస్థలపై టెర్ర రైజ్ చేసే ధోరణులను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతిపక్షాలు, సమాచార మాధ్యమాలు గొంతుకను వినిపించే హక్కు లేకుండా చూడటం నియంత పాలనేనని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి పత్రిక ఎడిటర్ పై వరస కేసులు నమోదు చేయడం ఆక్షేపణీయమన్నారు. పత్రికా స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, హక్కులను కాలరాసేలా చంద్రబాబు ప్రభుత్వం దిగజారుడు కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే పత్రికలపై దాడులను ప్రజాస్వామికవాదులు, అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

మున్సిపల్ గ్రౌండ్స్‌లో జీఎస్టీ వారోత్సవాల్లో 5వ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" వారోత్సవాలు అవగాహన కార్యక్రమాలులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో 5వ రోజు శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. బెండి మాధురి బృందంచే 22 మంది సభ్యులుచే ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. కుమారి శ్రీలత బృందంచే నాట్య శ్రీ నృత్య కళానికేతన్, డిసిసిబి కాలనీకి చెందిన బృందంచే అంబ ప్రార్థన, నర్తన గణపతి, శివతాండవం, వచ్చెను అలవేలు మంగ, గరుడ గమన, తంబూరి మీటివ, కదిరి, మధురాష్టకం, ఒకపరి, అయిగిరి నందిని, మరకత మణిమయ తరంగం, చందన చర్చి నృత్యాంశాలు అలరించాయి. ప్రతీ రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎగ్జిబిషన్ సందర్శనతో పాటు వినోదాన్ని పంచుతున్నాయి. 18వ తేదీన శనివారం రఘుపాత్రుని శ్రీకాంత్ బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారు. అక్టోబరు 19 వరకు ప్రతీ రోజూ విభిన్న సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగనున్నాయి.

కార్మికులకు వయోపరిమితి నిబంధన పాటించాలి

విశాలాంధ్ర - ఆమదాలవలస : మధ్యాహ్న భోజన పథకం పనివారల తొలగింపు పంచాయతీ ఉన్న తాధికారుల పరిశీలన పరిష్కార మార్గాన్ని చూపించే నా అనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. ఆముదాలవలస పురపాలక సం ఘ పరిధిలోని గేటు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్ పొట్నూరు వసంతకుమారిని తొలగించడంలో నిబం ధనలు పాటించలేదని ఆమె ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై కమిటీ విచారణ జరపాల్సి ఉంది. స్థానిక నాయకుని ప్రాపకం కోసం మండల విద్యా కమిటీ ఎంఈఓ, ఎంపీడీవో, ఎమ్మార్వోల కూడిన కమిటీ ఆమెను 2024 డిసెంబర్లో విధి నిర్వహణ సరిగ్గా లేదంటూ తొలగించారు. అందుకు సంబంధించి కమిటీ తీర్మానంలో కూడా పొందుపరచలేదు. వారి తప్పులు సరిదిద్దుకునేందుకు 2025 ఫిబ్రవరి 8వ తేదీన ఆమెకు విధులు సరిగా లేదని నిర్వహించలేదని నిన్ను ఎందుకు విధుల నుంచి తొలగించకూడదు వివరణ ఇవ్వాలని నోటీస్ అందించారు. వారి తప్పిదాలను కప్పిపుచ్చు కునేందుకు ముందు వెనక తేదీల్లో సమాచారాన్ని అందించడంతో ఆమె ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేశారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ లో ఉన్న ఆరుగురు సభ్యులు నాలుగు సంతకాల అవసరం ఉన్నప్పటికీ వాటిని ఫోర్జరీ చేసి ఆమెను తొలగించేందుకు రంగం సిద్ధం చేశారు. గొద్దు సంతోషి, కూన రాణి, గొల్లపల్లి నందిని లు కూడా అవి మా సంతకాలు కాదని రాతపూర్వకంగా హెచ్ఎం అధికారులు చేతికి అందించారు. హెచ్ఎంతో కూడిన మండల కమిటీ మున్సిపాలిటీలో పాఠశాల ఉన్నప్పటికీ పాత నిబంధనల మేరకు కమీషనర్ను కమి టీలో జోడించలేదు.

వయోపరిమితి నిబంధన ఉండదా...

రాజకీయ ప్రేరేపిత చర్యలకు చర్యలకు పాల్పడుతున్నట్లు ఉద్దేశ పూర్వకంగానే ఎండిఎం కార్మికురాలను తొలగించినట్లు తెలుస్తుంది. ఆమె కంటే ఎక్కువ వయసు ఉన్న ఇద్దరినీ కూడా (60 ఏళ్ల దాటి) తొలగించలేదు. సమగ్ర శిక్ష వర్కర్ల విరమణ వయసు 60 ఏళ్ల దాటి తే ఎంఈఓ సంబంధిత హెచ్ఎం లకు రీ కాల్ నోటీస్ అందించి తొల గించాలి. పలు ఎమ్మార్సీల్లో డీఈవో, ఓఎస్లు 60 ఏళ్ళు దాటితే విరమణ చేసిన దాఖలాలు ఉన్నాయి. ఉదాహరణగా ఇటీవల బూర్జ మండలం ఎంఆర్సి కార్యాలయంలో ఓఎస్ గా పనిచేస్తున్న రాజు విధుల నుండి తొలగించారు. ఆముదాలవలసలో గేటు పాఠశాలకు ఈ నిబంధనలు వర్తించవా నే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎంఈఓ లు ఒకటి ,రెండు ఉన్నారు. ఇంతవరకు 60 ఏళ్ల దాటిన కార్మికుల పై ఎటువంటి పరిశీలనా చేయలేదు. పాఠశాలల్లో జరుగుతున్న పనితీరులు ఇతర సమస్యలను ఎటువంటి పరిశీలన చేయకుండానే అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు వారి ఆదేశాల అనుసరిస్తూ అర్హులను తొలగించి, అనర్హులను కొనసాగించటం తీవ్ర ఆక్షేపనీయమని పలువురు ఉపాధ్యాయులు, కార్మికులు చర్చిం చుకుంటున్నారు. వద్యంలో సదరు బాధిత ఎండిఎం కార్మికురాలు ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ అధికారిగా శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మరియు వారి బృందం విచారణకు శనివారం రానున్న నేపథ్యంలో సమస్య పరిష్కారాన్ని నిబంధనలకు లోబడి చూపిస్తారా లేదా అనే అంశాన్ని వేచి చూడాలి.

శ్రీముఖలింగేశ్వర సన్నిధిలో కార్తీకమాసం ఉత్సవాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : వారాహి సమేత శ్రీ ముఖలింగేశ్వర స్వామి సన్నిధిలో కార్తీకమాసం ఉత్సవాలు అక్టోబర్ 22 నుండి డిసెంబర్ 21 వరకు ఘనంగా నిర్వహించనున్నామని, అలాగే అక్టోబర్ 27 మొదటి సోమవారం, నవంబర్ 3 రెండవ సోమవారం, నవంబర్ 5 కార్తీక పౌర్ణమి, నవంబర్ 10 మూడో సోమవారం మరియు నవంబర్ 17 నాలుగో సోమవారం నవంబర్ 21 శుక్రవారం రోజున కార్తీకమాసం ఉత్సవాలు ముగింపు కార్యక్రమాలు జరగనున్నాయని శ్రీముఖ లింగేశ్వరాలయ ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర - కవిటి : సూపర్ జిఎస్టి సేవింగ్స్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం కవిటిలో ఎంపిడిఓ ఎల్. త్రినాథ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పోర్ట్స్ స్టోర్స్, పిల్లల ఆట వస్తువులు షాప్‌లో జీఎస్టీపై అవగాహన కలిగించారు. సూపర్ జిఎస్టి సేవింగ్స్ పై, తగ్గిన రేట్లు పై లబ్ధి దారులకు అవగాహన కల్పించాలని ఆయన దుకాణ దారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి హౌసింగ్ ఏఈ ఎన్. రఘు, ఎస్బిఎం కోఆర్డినేటర్ సల్ల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర - కొత్తూరు : అక్రమంగా బాణసంచా నిల్వలు కలిగి ఉన్నా, బాణసంచా తయారు చేస్తున్న, లైసెన్సు లేకుండా దీపావళి బాణసంచా అమ్ము తున్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని కొత్తూరు సిఐ చింతాడ ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలతో దీపావళి జరుపు కోవాలని తెలియజేశారు. ఎవరికైనా ఇబ్బంది కలిగేటట్టు దీపావళి బాణసంచా కాల్చిన యడల వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి

జిల్లా పంచాయతీ అధికారి భారతిసౌజన్య

విశాలాంధ్ర - మందస : పంచాయితీ సిబ్బంది ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని జిల్లా పంచా యతీ అధికారి కే భారతి సౌజన్య అన్నారు. శుక్రవారం ఆమె మందస మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పంచాయతీ రికార్డులను నగదు లావాదేవీలను పరిశీలించారు. ఇటీవల ఈ పంచాయతీ కార్యాలయంపై అనేక అవినీతి ఆరోపణలు రావడంతో ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు నగదు లావాదేవీలు చేయాలని కార్యాలయం ఉద్యోగులను ఆదేశించారు. ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలని పంచాయతీ పాలన ప్రజలు మెచ్చుకునేలా ఉండాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలాస డివిజనల్ పంచాయతీ అధికారి ఐవి రమణ మందస ఎంపీడీవో వై వెంకటరమణ డిప్యూటీ ఎంపీడీవో తిరుమల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్ పట్నాయక్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - మందస : మండలం బైరి సారంగ పురం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రభాకర్ పట్నాయక్ సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సంవత్సరాలు తరబడి కృషిచేసి ప్రజలందరి మన్ననలను పొందారని కొనియాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ సమాజ సేవ కార్యక్రమాలకు కూడా అంకితభావంతో కృషి చేసి మంచి పేరు గడించారని అన్నారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో పదవీ విరమణ పొందిన హెచ్ఎం ప్రభాకర్ పట్నాయక్ దంపతులను ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల మాజీ ఎమ్మెల్సీ రఘువర్మ, ఎంపీడీవో వై వెంకటరమణ మండల విద్యాశాఖ అధికారులు ఎం.లక్ష్మణరావు ఎం.భాస్కరరావు స్థానిక ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సునీత కుమారి పాడి ఉపాధ్యాయులు కె.పద్మ వి.నాగరత్నం ఎస్.పద్మావతి కే.కుమారి బి.బైరాగి మహేష్ ఝాన్సీ పాఠశాల కమిటీ చైర్మన్ చింతాడ అప్పలస్వామి డాక్టర్ వెంకటరావు సర్పంచ్ ఆర్ సరస్వతి ఎంపిటిసి లక్ష్మమ్మ స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వెంకటరావు ఆర్థిక సహాయంతో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

మున్సిపాలిటీ అభివద్ధే ధ్యేయం : మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి శ్రీనివాస నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు మూడు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చైర్మన్‌గా పని చేసిన నాలుగున్నర ఏళ్లలో పార్టీలకు అతీతంగా రహదారులు, కాలువలు, ఇంటింటికి తాగునీరు అందించడం వంటి ఎన్నో అభివద్ధి పనుల చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక కౌన్సిలర్లు తన దృష్టికి తెచ్చిన, సమస్యలతో పాటు, తన పర్యటనలో గుర్తించిన సమస్యలను కూడా పరిగణలోనికి తీసుకొని అన్ని వార్డులకు సమాన ప్రాతిపదికన నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఉన్న తన పదవి కాలంలో కూడా మరిన్ని అభివద్ధి పనులు చేపట్టి ఈ పాలకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని అభిప్రాయపడుతున్నానని దీనిని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లొడగల కామేశ్వరరావు యాదవ్, గాలి క్రిష్ణారావు, గురిటి సూర్యనారాయణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్ మూల క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

భావ ప్రకటన స్వేచ్ఛకు సీఎం చంద్రబాబు తూట్లు

విశాలాంధ్ర - పలాస : భావ ప్రకటన స్వేచ్ఛకు ముఖ్యమంత్రి చంద్రబాబు తూట్లు పొడుస్తున్నారని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పలాస ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నకిలీ మద్యంపై వార్తలు రాస్తే కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని. భవిష్యత్తులో వార్తలు రాయాలంటేనే జర్నలిస్టులు భయపడే పరిస్థితి నెలకొందన్నారు. వార్తలు రాస్తే కేసులు పెట్టడం చాలా దారుణమని, కేసులతో మీడియా వ్యవస్థలను భయపెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సమంజసం కాదన్నారు. మీడియా సంస్థలను ప్రభుత్వాలు ఒకేలా చూడాలని కోరారు. వార్తలు రాసే రిపోర్టర్లు, ఎడిటర్లను కేసులతో వేధించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సాక్షిపై కక్ష సాధింపు చర్యలు, జర్నలిస్టులు, మీడియా సంస్థలను ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం మానుకోవాలని అన్నారు. లేని పక్షంలో జర్నలిస్ట్ సంఘాలన్నీ ఏకమై పోరాడతాయి" అంటూ ఏపీయూడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి.మహరణలు హెచ్చరించారు. అనంతరం పలాస ఆర్డీఓ జి.వెంకటేశ్‌కు జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ నేతాజీ, సీనియర్ జర్నలిస్ట్ వంకల రాజారావు, జర్నలిస్టులు కొంచాడ రవి శంకర్, దుబ్బ రాజగోపాల్, కె.చలపతి, ప్రజా సంఘాల నాయకులు వంకల మాధవరావు, ఎన్.గణపతి, పుచ్చ దుర్యోధనరావు, మద్దిల ధర్మారావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ఏపీ ఎన్జీవోల సంఘం అధ్యక్షులు బోనెల

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎపి ఎన్జీవోల సంఘం అధ్యక్షులు బోనెల గోపాల్ కోరారు. శుక్రవారం పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనెల గోపాల్ మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు, నిర్దేశించే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. తాము ప్రజలలో బాగమే అని ప్రభుత్వం గుర్తించి ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. అంతే కాకుండా ఎపి ఎన్జిఓలు కూడా సంఘానికి బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సిహెచ్ రఘురాం, పంచాయితీ కార్యదర్శి సద్గుణరావు, సిహెచ్ అదమ్మ, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, పద్మావతి ఆరోగ్య సిబ్బంది మేరి, విమల, త్రివేణి, సచివాలయ సిబ్బంది హర్ష, లోలక్షి, సుమతి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టండి

మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు వినతి

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి శివాజీనగర్ రెండవ వీధిలో సి.సి.రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని వీధి వాసులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుకు వినతిపత్రం అంద జేశారు. చైర్మన్ బల్ల గిరిబాబు శివాజీ నగర్‌లో శుక్రవారం పర్యటించగా తూర్పుకు ఉన్న రెండవ వీధికి చెందిన మహిళలు ఆయనను కలిసి తమ రోడ్డు దుస్థితిని వివరించారు. శివాజీనగర్‌లో ఎన్నో వీధులలో రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ ప్రారంభంలో ఉన్న రెండవ వీధిలో సి.సి.రోడ్డు నిర్మాణం కాకపోవడం విచారకరమన్నారు. తమ వీధిలో రోడ్డుపై రాళ్లు తేలిపోయి ఉండడం వల్ల వాహనదారులు పడిపోవడంతో పాటు, వృద్ధులు నడిచివెళ్లిన వారు రాళ్లు తగిలి పడిపోతున్నారని, అంతే కాకుండా చిన్న పాటి వర్షానికి కూడా చెరువులా తలపిస్తుందని తమ వీధి దుస్థితిని చైర్మన్‌కు వివరించారు. దీనిపై స్పందించిన చైర్మన్ బల్ల గిరిబాబు ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్ చేసి ఈ వీధిలో ఎందుకు రోడ్డు వేయలేక పోయామని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అయితే గతంలో రోడ్డు మంజూరు చేసి సి.ఆర్ జరిగిందని, టెండర్లు పిలవడంలో జాప్యం జరిగిందని ఎఇ కిరణ్ వివరించడంతో తక్షణమే ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఆదేశించారు. ఒక నెలరోజులలో రహదారి నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందని వీధి ప్రజలకు చైర్మన్ హామీ ఇవ్వడంతో వీధి ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొత్తూరు : కులం పేరు చెప్పు కుంటూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న తహసీల్దార్ బాలకృష్ణ పై చెర్యలు తీసుకువాలి అంటూ దళితనాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత మండల సర్వసభ్య సమావేశం స్థానిక కార్యాలయంలో భాగంగా తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయి. స్థానిక తహసిల్దార్ బాలకృష్ణ సమావేశంలో ప్రోటోకాల్ రగడకు దారితీసింది. వేదికపై వైస్ ఎంపీపీలు కూర్చోవడం ఏంటి అని ప్రశ్నిస్తూ వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్‌ని దుయ్యబట్టారు. మాటలు సరిగా రాని లేకపోతె దరువులు పడతాయి అంటున్న తహసీల్దార్ వాగ్వాదానికి దిగినారు. ఈ క్రమంలో అక్కడ ఉండే స్థానిక దళిత నాయుకులు అందరూ ఒక్కసారి షాక్‌కి గురయ్యారు. తహసీల్దార్ పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తహసీల్దార్ ప్రస్తుతం పొజిషన్ సర్టిఫికెట్ సంబంధించి రగడ తాసిల్దార్ పై నడుస్తూ ఉన్న క్రమంలో అది మరొవక ముందే సర్వసభ్య సమావేశంలో రగడ సర్వత్ర తాజా ప్రతినిధుల్లో చర్చికి దారితీసింది ప్రజా ప్రతినిధులపై దురుసుగా ప్రవర్తించడం సరికాదని వివిధ గ్రామాల దళిత నాయుకులు పత్రికా సమావేశంలో తెలియజేశారు. ఇలా ప్రజావ్యతిరేక కార్య కలాపాలు చేస్తున్న ఎమ్మార్వోపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కర్లెమ్మ ఎంపీటీసీ వడ్డీ గౌరీ కుమార్, టోంపల గోపి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టోంపల వెంకట్రావు జేఏసీ నాయుకులు, వడమ శ్రీనివాస్ రావు మాజీ ఎంపీటీసీ ప్రతినిధి, శమ్మాన ఉదయ్ కుమార్ జేఏసీ నాయుకులు, పుచ్చ అప్పారావు కర్లెమ్మ ఆర్ అండ్ ఆర్ సర్పంచ్, చింతాడ శ్రీను ఇరపాడు గ్రామ ఎంపీటీసీ, ధూళి దాలయ్యా జేఏసీ నాయుకులు, పసుపురెడ్డి అశోక్ కుమార్ పైడి కులం అధ్యక్షులు, దోర్నాన ఎందునాయుడు, బలగ సింహాచలం, బైరి సింహాచలం, తలసాని శ్రీను, లోపింటి అప్పలస్వామి, కలగాటి చిన్నారావు, ధూళి ఇల్లయ్య, తలచంద్ర రాంబాబు మొదలగు దళిత నాయకులు పాల్గొన్నారు.